వెలుగు
లైఫ్
గురువారం
11.04.2019
www.v6velugu.com



వినోదం అంటే సినిమా, సీరియల్స్, అదరగొట్టే రియాలిటీ షోస్..! ఆఫ్‌కోర్స్ కొత్త జనరేషన్‌కి యూట్యూబ్, సోషల్ మీడియా కూడా. ఇప్పుడంటే పొద్దున లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు వందలకొద్దీ ఛానెళ్లు.. థియేటర్‌లో వారం వారం విడుదలయ్యే లెక్కలేనన్ని సినిమాలు.. 24 గంటలు కట్టిపడేసే సీరియల్స్. కానీ ఇవేమీ లేని రోజుల మాటేంటి? ఆ రోజుల్లో వినోదమంటే ఊరూ వాడా హోరెత్తించే తోలుబొమ్మలాటే. ఆ తర్వాత వచ్చిన హరికథలు, నాటకాలు, నాటికలు, సినిమాలు అన్నింటికీ మూలం ఈ ప్రాచీన కళే. 'తోలుబొమ్మలాట చూడరో' అంటూ సొగ్గాడు చేసే హంగామా.. ప్రజలను పడీపడీ నవ్వేలా చేసింది.

వినోదాల బొమ్మలు

— లైఫ్ బ్యూరో

'తొంబై అమడలోలు తోలుబొమ్మలాట ఆడాలి, అత్తో అమడలోలు హరికథ చెప్పాలి' అనేవాళ్లు అప్పట్లో. దీన్ని బట్టి ఆ రోజుల్లో తోలుబొమ్మలాటకు ఎంత ఆదరణ ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఇంటర్నెట్, సినిమా లేని రోజుల్లో.. పల్లెటూరి ప్రజలకు వినోదం అంటే గుర్తొచ్చేది తోలుబొమ్మలాటే. తోలుబొమ్మలాట ప్రదర్శిస్తున్నారని తెలిస్తే చాలు చిన్నా, పెద్దా. ముసలి ముతకా అందరూ తెల్లవార్లూ కూర్చొని చూసేవాళ్లు. పక్క ఊళ్లలో తోలుబొమ్మలాట జరుగుతుందంటే ఎడ్లబండ్లు కట్టుకుని మరీ వెళ్లి చూసేవాళ్లు. ఇప్పుడు టీవీలో కూడా రావడం తగ్గిపోయింది. ఆ బొమ్మలు ఎలా ఆడుతున్నాయో అని తదేకంగా చూసే వాళ్లు చిన్నారులు.. చూస్తూ చూస్తూనే నిద్రలోకి.. అటు నుంచి కలల ప్రపంచంలోకి జారుకున్న రోజులను ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు చాలామంది.

అప్పట్లో ఒక్కొక్క ఊరిలో ఒక తోలుబొమ్మలాట. మూడో లేదా ఐదు రాత్రుళ్లు ప్రదర్శనంగా ఆడించేవాళ్లు. తోలుబొమ్మలాట అంటే కేతిగాడు, బంగారక్క, జుట్టుపోలిగాడి పాత్రలే గుర్తొస్తాయి. ఈ పాత్రలు పల్లెవాసుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నాయి. తోలుబొమ్మలాట ప్రధాన కథకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో, ఈ హాస్యపాత్రలకు అంతే ప్రాధాన్యత ఉంటుంది.

పొట్ట చెక్కలయ్యేలా...

ముఖ్యంగా తోలుబొమ్మలాట అంటే చాలు అందరికి ఠక్కున కేతిగాడు, బంగారక్క, జుట్టుపోలిగాడు, అల్లాటప్పగాడు వంటి హాస్యపాత్రలే గుర్తొస్తాయి. ఉత్కంఠగా సాగుతున్న కథ మధ్యలో ప్రవేశించి ప్రజలను కడుపుబ్బా నవ్విస్తాయి ఈ పాత్రలు. ఇవి కథా ప్రారంభం నుంచి చివరి వరకూ అడుగడుగునా హాస్యంతో ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ పాత్రల హాస్యం చాలా మోటుగా ఉంటుంది. కానీ కడుపు చెక్కలయ్యేలా నవ్విస్తాయి. చాలామంది ప్రేక్షకులు కథ కంటే హాస్యపాత్రల ప్రవేశం కోసమే ఎదురుచూస్తుంటారు. అయితే ఏదైనా ప్రదర్శన మొదలైనప్పటి నుంచి ముగిసేదాకా ఎవరికీ విసుగు అనిపించదు. కేతిగాడి పాత్ర అతి పవిత్రమైంది. అన్ని బొమ్మల కన్నా కేతిగాడి బొమ్మని స్పష్టి. ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు పాటలలో పులకలాగా ఒక అడుగు లోటు తెరమీద ఉండే చాలు హాస్యంగా ప్రవేశిస్తూ మిగిలిన పాత్రలను పలకరిస్తుంటాడు. ప్రదర్శనలో బంగారక్కను గడుసరి పెళ్లాంగా సృష్టిస్తారు. ఆమెకు పోలిగాడికి నిరంతరం కయ్యం నడుస్తూ ఉంటుంది. కొంటె చేష్టలు చేస్తూ, మరి నా సేవకుడి రాజ్ 'బాలిక్కి' వాడంటే దుడ్డు వాడుంటాడనే నామెక ప్రజాదు బంగారక్క, జుట్టుపోలిగాళ్ళ తుండ్లు వాడు అల్లాటప్పగాడు. కనీ బొమ్మల ద్వారా వీళ్లు పలికించే కథలు పల్లెవాసులను బాగా ఆకట్టుకునేవి. వీళ్లందరినీ నడిపించే సూత్రధారి పాత్రకి చాలా ప్రాముఖ్యత ఉంది.

సూత్రధారుడు సొగ్గాడు

నాటకానికి, సినిమాకు దర్శకుడిలా తోలుబొమ్మలాటకు సూత్రధారి ప్రధాన బాధ్యత తీసుకునేవాడు. సూత్రధారుడు కథను వివరంగా, వాక్చాతుర్యంగా చెబుతుంటాడు. అవసరమైనంత వరకు అర్థాలను వివరిస్తూ వివరిస్తాడు. పాత్రలకు అనుగుణంగా గొంతు మారుస్తుంటాడు. ప్రేక్షకుల ఆదరణను, విసుగుని గమనిస్తూ సమయానుకూలంగా మార్పులు చేస్తూ ఇతర హాస్యపాత్రలను ప్రవేశపెడతాడు. అవకాశాలను నవ్వించే సూత్రధారుడే పాత్ర కల్పించేవాడు. సొగ్గాడు వేసే కామెడీ పంచ్‌లు ఆకట్టుకునేవి. తోలుబొమ్మలాటలో ప్రదర్శించే నాటకానికి తగ్గట్లే పాటలను సొగ్గాడు తెరవెనుక ఉండి శ్రావ్యంగా వినిపించేవాడు. నాటకంలోని పాత్రధారుల సన్నివేశాలను తెరవెనుక ఉండి కళాకారులు బొమ్మలతో ఆడిస్తూ ఆటను కొనసాగించేవారు.

వినోదం కోసం

ఒకప్పుడు పల్లెల్లో వానలు పడకపోతే.. పంటలు సరిగా పండకపోతే తోలుబొమ్మలాట ఆడించేవాళ్లు. అలా చేస్తే వానలు కురుస్తాయని నమ్మకం. వీటి నిర్వాహకులు అప్పట్లో పల్లె ప్రజలంతటా చందాలు వేసుకునేవాళ్లు. ఊరి మధ్యలో ఖాళీ ప్రదేశాల్లో, ఊరి చావిళ్లలో ప్రదర్శనలు జరిగేవి. తోలుబొమ్మలాట వల్ల ఊరికి పట్టిన శని, ఇతర పీడలు కూడా పోతాయని ప్రజలు నమ్మేవాళ్లు. కానీ ఈ నమ్మకాలతో సంబంధం లేకుండా వినోదం కోసమే తోలుబొమ్మలాటను ఆదరించేవారు ఎక్కువగా ఉండేవారు.

సమాచార వారధిగా

వార్తాపత్రికలు, రేడియో వంటి సమాచార వ్యవస్థలేని రోజుల్లో తోలుబొమ్మలాటే సమాచార మాధ్యమంగా కూడా పనిచేసింది. గ్రామ సంచారంగా సాగే ఈ కళాప్రక్రియ ఒక గ్రామంలోని సమాచారాన్ని మరో గ్రామానికి చేరవేసేది. ఆరోగ్య విషయాలు, నీతి నియమాలు, రాజకీయ మార్పులు, దొంగ వ్యాపారుల గుట్టు మొదలైన ఆనాటి స్థితిగతులను బొమ్మలతో దృశ్యరూపంగా అందించిన సమాచార వారధిగా నిలిచింది.

వినోదంతో పాటు

వినోదంతో పాటు మంచి, చెడులను కూడా తెలియజేసేవి తోలుబొమ్మలాటలు. కుటుంబంతో వ్యవహరించాల్సిన తీరు, సామాజిక సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలి.. అనే అనేక సందేశాత్మక ప్రదర్శనలతో తోలుబొమ్మలాట ఆదరణ అనిపించుకుంటుంది. బంగారక్క, కేతిగాడు, పోలిగాడు, అల్లాటప్ప పాత్రలు ప్రదర్శనా సమయంలో సందర్భాన్ని బట్టి నటిస్తూ సమాజంలోని దురాచారాలను ఎత్తి చూపుతూ మనుష్యుల్ని కదిలించేవి. అంతేకాదు మనుషుల మధ్య ఉండాల్సిన ఐక్యత, అనురాగాలను కూడా చక్కగా వివరిస్తాయి ఈ తోలుబొమ్మలు. రామాయణ, మహాభారత ఘట్టాల్లోని సాహసకథలను కూడా వినోదాన్ని జోడిస్తూ ప్రదర్శించేవాళ్లు.

ఇళ్లలోనే కాలక్షేపం

తోలుబొమ్మలోళ్లు ఊళ్లోకి వచ్చారు అంటే చాలు.. ఊరు ఊరంతా పండుగ వాతావరణం నెలకొనేది. ఒక దశాబ్దం క్రితం వరకు బొమ్మలను ఒక అద్భుతంలా చూసేవాళ్లు. సాయంత్రం కాగానే అందరూ అక్కడ వాలిపోయి తోలుబొమ్మలాట ప్రదర్శనకు చేరుకునేవాళ్లు.

కానీ ప్రస్తుతం సాంకేతికత కారణంగా ఆదరణ తగ్గుతూ వస్తోంది. టీవీ సీరియళ్లతోనే కాలక్షేపం చేయడానికి అలవాటు పడిపోయారు. సినిమాలు, షికారు, మల్టీప్లెక్స్ లాంటివి వచ్చిన తర్వాత ఈ కళకు ఆదరణ తగ్గింది. కానీ ఇప్పటికీ ఈ కళనే నమ్ముకుని జీవించేవాళ్లు ఉన్నారు.

ఈ కళపైన ఆసక్తితో చాలామంది ఈ తరం పిల్లలకు దానిని పరిచయం చేస్తున్నారు హైదరాబాద్‌కి చెందిన పద్మిని రంగనాథన్.

ఆదరణ తగ్గింది.

మా తాత ముత్తాతల నుంచి ఈ వృత్తినే నమ్ముకున్నాం. అప్పటి ఊళ్లల్లో భాగవతం కథలు, రామాయణాలు, పెళ్లిళ్లకు ముచ్చట్లు వినిపిస్తారు. కానీ ఒకప్పుడు తోలుబొమ్మలాటకున్న ఆదరణ ఇప్పుడు లేదు. నాటకాలు, సినిమా నాటకాలు ప్రభావం వల్ల మా కళకు ఆదరణ తగ్గింది. సినిమా టీవీల్లాంటి వైపు పరుగులు తీస్తున్న తరంతో పిల్లలకు ఈ తరం వాళ్లకి పెద్దగా తెలియడం లేదు అంటున్నారు తోలుబొమ్మలాట కళాకారుడు జగన్నాథం.

మనసుకి హత్తుకునేలా

పప్పెట్ అనేది పిల్లలకే కాదు పెద్ద వాళ్లకి వినోదాన్ని అందిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. చదువుకునే రోజుల నుంచే పరిశోధన, బోధన ఈ రెండు అంశాలు నాకు చాలా ఆసక్తి. 2003 లో మా బాబు కోసం ఒక బొమ్మ తయారు చేశాను. ఆ బొమ్మ గురించి స్కూల్లో టీచర్లకు చెప్పారు. వాళ్లు నన్ను స్కూల్‌కి పిలిచి పిల్లల కోసం మరిన్ని బొమ్మలు చేయమని అడిగారు. అలా అనుకోకుండా తోలుబొమ్మల ప్రపంచంలోకి వచ్చాను. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠంలో ఇంగ్లిష్ బోధించాను. అప్పుడు ఇంగ్లిష్ గ్రామర్‌ని బొమ్మలు ఉపయోగించి చెప్పేదాన్ని.

మొదట్లో బొమ్మలాట, తోలుబొమ్మలాట ఒకటే అనుకునేదాన్ని. కానీ తెరవెనుక ఆడేది తోలుబొమ్మలాట. తెరముందు ఆడేది బొమ్మలాట. అందుకే ఈ రెండింటి మీద పరిశోధనలు చేశాను. ఈ రెండు ఆటల్లో పాత్రలన్నీ దాదాపు ఒకటే ఉంటాయి. అందుకే ఈ రెండు ఆటల సహాయంతో పలు సందేశాత్మకమైన అంశాలను మనసుకి హత్తుకు పోయేలా చెప్తున్నాను. ఎన్నో సామాజిక అంశాలను బొమ్మలాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ఈ మధ్య లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు, సంస్కృతి, స్వచ్ఛత వంటి విషయాలను తెలియజేశాం. కొన్ని పాఠశాలలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. మన ప్రాచీన కళను ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు తెలియజేయాలనే ఆలోచనతో నేను తోలుబొమ్మలాట శిక్షణా శిబిరాలను కూడా నిర్వహిస్తున్నాను అని పద్మిని రంగనాథన్ చెప్పారు.